# సిగ్గు పడితే సక్సెస్ రాదు !

డా॥ వాసిలి వసంతకుమార్




SUCCESS

అనుకరించు ! అనుసరించు !! అన్వేషించు !!!



# సిగ్గు పడితే సక్సెస్ రాదు !

డా॥ వాసిలి వసంతకుమార్



SHYING AWAY FROM

# SUCCESS

అనుకరించు ! అనుసరించు ! అన్వేషించు !!!



**A BOOK FROM YOGAALAYA RESEARCH CENTRE**

# THE SUCCESS
# SIGGU PADITE SUCCESS RAADU !


*by*

**Dr. VAASILI VASANTA KUMAR**

**M.A., Ph.D.,**



First Edition : July 10, 2012

Second Edition : December, 2012



© Dr. Vaasili Vasanta Kumar

*No part of this book is transformed into any form*
*without the permission of the author*



**Price : Rs. 100/-**

Published by

**YOGAALAYA**
Plot 90, Krishna Enclave, Military Dairy Farm Road,
Trimulgherry, SECUNDERABAD - 500 015.
Phone : 040 - 2779 6676, 93 93 93 39 46
E-mail : drvaasili@yahoo.co.in
www. yogaalaya.org www.yogalaya.in

Title by
**ANU JAY VOOTLA**

---

All the articles are serialized in ANDHRA BHOOMI Daily News Paper



# ఇలా చూసుకోండి ...


## స్పెషాలిటీనే మన సక్సెస్ 8



మనం ఊపిరి తీసుకుంటున్నది వర్తమానంలో, మనం వర్తనం సాగిస్తున్నది సమకాలీన సమాజంలో కాబట్టి మన వ్యక్తిత్వం కూడా సమాంతరంగా శోభించాలి.



## మన దృక్పథమే మన సక్సెస్ ! 11

సక్సెస్‌ను చూస్తూ అడుగులు వేస్తే ఫెయిల్ కాక తప్పదు...ఫెయిల్యూర్‌ను అంచనా వేస్తూ అడుగులు వేస్తుంటే సక్సెస్ సమీపమవుతుంటుంది.

## పర్సనాలిటీనే మన స్పెషాలిటీ 12



ముందు నిన్ను నువ్వు గెలవాలి! అది నీ పర్సనల్ గెలుపు. ఆ గెలుపుతో పదిమందినీ గెలిపించగలిగితే 'గెలుపు కిరీటం' దక్కినట్లే !



## మనలోని శత్రుత్వాన్ని జయించాలి ! 15

'మూర్ఖత్వం' మనలో ఉండకుంటే శత్రువులలో సైతం మిత్రవాత్సల్యాన్ని చూడగలుగుతాం. 'దక్షత' మనలో ఉంటే అయినవారు, కానివారు అన్న వ్యత్యాసం కనిపించదు.

## సక్సెస్ అంతంకాని ఆరంభం 16



ఆరాటమే సక్సెస్ తత్వం. అంతేకానీ సంతృప్తిపడటం సక్సెస్ సూత్రం కాదు. ఈ తత్వం తెలిస్తే విజయరహస్యం తెలిసినట్లే !



## మన విశ్వాసమే మన బలం 19

మన బుద్ధి మూలనపడకుండా మూలనపడ్డవాటిని, వెనకపడ్డవాటిని ఉపయోగించుకోవటంలోనే, ఉపయోగంలోకి తీసుకురావటంలోనే మనం ఏమిటో, మన సమర్థత ఏమిటో బయటపడేది.

## ప్రాక్టీస్ + ప్రాక్టీస్ = సక్సెస్ 20



గమ్యాలు ఎప్పటికప్పుడు ఏర్పడుతున్నకొద్దీ గెలుపుబాటలో ప్రయాణవేగం మారుతుంటుందే తప్ప ప్రయాణం మాత్రం ఆగదు. ఆ ఆగని ప్రయాణమే గెలుపుకు శాశ్వత చిరునామా.



**డేరింగ్ + డాషింగ్ = కేరింగ్** 23

మన విషయంలో మనం 'కేరింగ్' కాకపోతే మరెవరూ మనల్ని కేర్ చేయరు... మన వ్యక్తిత్వపరంగా కేర్‌టేకర్‌లం మనమే కావాలి.

**సక్సెస్ టూల్స్ మనమే !** 24




సక్సెస్ అంటే ఏమిటో మనకు మనంగా తెలుసుకోవాలి. దేన్ని సక్సెస్ అనుకోవచ్చో మనమే నిర్ధారించుకోవాలి. అంతేకానీ మరెవరో చెప్పిందే సక్సెస్ అనుకోకూడదు.




**క్రమవికాసంతోనే విజయం !** 27

విలువలను నిర్ణయించుకోగల వివేచన మన వ్యక్తిత్వంలో ఉంటే మన మాటలు మితిమీరవు ... చేతలు ముడుచుకు కూర్చోవు.

**గెలవాల్సిందీ, గెలిచేదీ మనమే !** 28



కాంపిటీషన్ పరంగా అసూయలు ఉంటాయి. స్టడీస్ పరంగా స్పర్థలు ఉంటాయి. ఈ రెండూ దరిచేరకుండా ఉండాలంటే స్నేహంగా స్పందించటం, సమయానికి ప్రశంసించటం తెలియాలి.




**అనుకరించు ! అనుసరించు !! అన్వేషించు !!!** 32

సక్సెస్ అనేది ప్రాపంచికంగా అనిపించినా అది వైయక్తికం. దాని మూలాలు మనలోనే ఉంటాయి. పైకి కనిపించవు. ఆ గెలుపు తపన మన నరనరాన చేరి ఉంటుంది.

**మార్గం తెలిస్తే వేగం సాధ్యమే !** 35




సరియైన మార్గాన ప్రయాణించగలిగితే ప్రగతి శీఘ్రగతినే సాధ్యమవుతుంది. అంతేకానీ మార్గం తెలీనిదే ఎంత వేగంగా దూసుకెళ్లినా ప్రగతి వేగవంతం కాదు.



**సరిచేసుకోగలిగితే సక్సెసే !** 36

విశ్వాసం, బాధ్యత, నిజాయితీలు మన స్వంతమైతే నెగెటివ్‌గా ఆలోచించమన్నా ఆలోచించలేం. పాజిటివ్ ఆటిట్యూడే మన వర్తనం అవుతుంది.

**ప్రయత్నించు ! పరిశ్రమించు !! ఫలితం పొందు !!!** 40



పట్టుసడలకుండా అన్నిదారులగుండా ప్రయత్నిస్తే ఏదోఒకదారిన గమ్యానికి చేరుకుంటాం. చేరినతర్వాత సేదతీరటం కాదు ... ఆ సక్సెస్‌ను నిలుపుకోవటం ప్రధానం.



**సిగ్గుపడితే సక్సెస్ వెంటపడదు !** 44

జీవితంలో గెలవాలంటే ఎక్కడికో పరిగెత్తక్కరలేదు. మన జీవితంనుండే, మన పరిసరాలనుండే గెలుపు సూత్రాలను పట్టుకోవచ్చు. సిగ్గుపడకుండా, అవమానం అనుకోకుండా కాళ్లను, కాలాన్ని నమ్ముకుంటే సక్సెస్ షూర్.

**ఇష్టపడితే సక్సెస్ సాధ్యమే !** 48



పదిమందిలో విజేతలం కావాలంటే 'వ్యక్తి'గా మనం పదింతలు కావాలి. పదింతల వేగాన్ని ఆశించాలి. పదింతల శక్తిని పదిలం చేసుకోవాలి. కష్టం అనే మాట క్షణమైనా కళ్లముందుకు రాకూడదు.



**పడింది మనమే ... ఎవరిని నిందించాలి !?** 52

జాగ్రత్త పడకపోతే, ఒళ్లు తెలీకుండా ప్రవర్తిస్తే స్వేచ్ఛ కూడా ప్రమాదానికి గురి అవుతుంది. నిర్వహణలో, ఆచరణలో స్వేచ్ఛగా ముందడుగులు పడుతున్నప్పటికీ జాగ్రత్తలు తీసుకు తీరవలసిందే !

**బాధ్యత పెరగాలి ... బాధ్యులం కావాలి !** 56



సక్సెస్ అనేది ఏదో ఒకచోట ఆగేది కాదు. పెరుగుతూ పోయేది. ఒక లక్ష్యాన్ని చేరుకోవటం సాధించటమే ! విజయమే ! అయినా సక్సెస్ అక్కడితో ఆగిపోదు. మునుముందుకు సాగిపోతుంటుంది.



**చెరగని చిరునవ్వే విజేత !** 60

విజేత ప్రపంచంలో ఉండడు ... మనలోనే ఉంటాడు ... మన హృదయంలోనే ఉంటాడు... మన మనసులోనే ఉంటాడు ... మన చూపులోనే ఉంటాడు.

**గెలిచేదీ మనమే ! ఓడేదీ మనమే !** 63



జాగ్రత్త పడకపోతే విజయం సైతం చివరి మలుపులోనైనా జారిపోయే ప్రమాదం ఉంది.



**గుప్పెడు అవకాశాలు గుప్పిట నిలవాలి !** 64

విజేతలకి విజయం వర్తమాన క్షణమే ! ఫస్ట్ కమ్ ... ఫస్ట్ సర్వ్‌డ్ అన్నట్టుగా సక్సెస్ కూడా మొదట వచ్చినవారికే అందుబాటులో ఉంటుంది. లేట్‌కమర్స్‌కి ఆలస్యంగానే వడ్డిస్తుంది.

**మనమే కర్తలం ... కర్మలం ... క్రియలం !** 68



నచ్చని అంశాలను నచ్చే అంశాలుగా మలచుకోగల సామర్థ్యం, నైపుణ్యం మనలోనే ఉన్నాయి. నచ్చకపోవటానికి గల కారణాలను పట్టుకోగలిగితే నచ్చకపోవటం అంటూ ఉండదు.



**అభ్యసించాలి !! ఆర్జించాలి !** 72

జీవితంలో జీవించటం తెలియాలంటే మన లెర్నింగ్, ఎర్నింగ్, యూనింగ్‌లు త్రికర్మలు కావలసిందే ! విద్యార్జన అనేది లెర్నింగ్, ధనార్జన అనేది ఎర్నింగ్, జ్ఞానార్జన అనేది యూనింగ్ !

**ధైర్యమే సంతకం కావాలి !** 76



భయపడని వ్యక్తిత్వం మనదైనపుడు, పరాక్రమించే తత్వం మనదైనపుడు అనుకూలతలుగా పరిణమించటానికి ఏవీ ప్రతికూలతలు, అననుకూలతలు కావు.



**ఒక్కరమే ... కానీ ఒంటరివారం కాము !** 80

మనం ఒక్కరమే కావచ్చు ... కానీ ఒంటరివారం కాము. కారణం మనతో ధైర్యం ఉంది ... మనలో ధైర్యం ఉంది ... మనకు ధైర్యం ఉంది. మన గుండెలో మనమే కొలువై ఉండటమే లీడర్‌షిప్ క్వాలిటీ.

**పిరికితనాన్ని పెరికేయాలి !** 84



విజయమార్గాన తడబడకుండా ఉండగలిగితే, ప్రేమతో పరుగు లంకించుకుంటే విజయం అక్కున మనం చేరక్కరలేదు ... విజయమే మన కౌగిలిలో వొదిగిపోతుంది. విజేత మనమే అవుతాం.



**మనల్ని మనం అంగీకరించగలగాలి !** 88

మనల్ని మనం యదాతథంగా అంగీకరించగలిగితే ఇతరులు కూడా మనల్ని అంగీకరిస్తారు. అంటే మన తత్వం మనల్ని వీడనంతకాలం ఇతరులు సైతం మన తత్వాన్ని ఆహ్వానించే తీరతారు.

**కంప్లయింట్‌లు కాంప్లిమెంట్‌లు కావు !** 92




బయటినుండి వచ్చే విమర్శలను మనసులో కుక్కుకోవటం మానేయాలి ... అవి గుండెగదిని చేరకమునుపే వివేచించుకోవాలి ... అవసరాల్ని మనసుపొరలలోకి చేర్చుకుంటూ అనవసరాల్ని బుట్టదాఖలు చేస్తుండాలి.



**కారెక్టర్ అంటే రెప్యుటేషన్ కాదు** 96

మనం ఏమిటో మనకు తెలిస్తే తప్ప, మన శక్తి ఏమిటో మనకు తెలిసివస్తే తప్ప వ్యక్తిమత్వం వెలికిరాదు. మనలో స్వతహాగా ఉన్న శక్తే అగ్గిలా రాజుకోవాలి. ఆ అగ్నికణమే మనలోని కణకణాన్ని రగిలించగలగాలి.

**సమదర్శనంతో సమవర్తులం కావాలి !** 100



కారెక్టర్ పరంగా మన వ్యక్తిత్వంలో డీగ్రడేషన్ అనేది పనికిరాదు ... మనం ఏర్పరచుకున్న విలువలు పడిపోకూడదు ... మన మనస్తత్వం దిగజారకూడదు.




**ఫెయిల్యూర్ వెంటే సక్సెస్ !** 104

అపజయం అనేది సక్సెస్‌కు ఒక సంకేతం ... అది ఒక సందేశాన్ని మోసుకొచ్చినట్లే! పాత ప్రయత్నాలు పనికిరావు ... కొత్త ప్రయత్నాలు అవసరం అన్నది ఆ సందేశం.

**సంకల్పిస్తే సక్సెస్ సిద్ధిస్తుంది !** 108

మనం ధ్యానమగ్నం కాగలిగితే మనలోని లైఫ్ఎనర్జీ ఊటబావి నుండి ఉబికివచ్చే నీరులా జీవితంలోకి ఉబికి వస్తుంది. ఆ జీవశక్తికి మరోపేరే సక్సెస్.



| | |
|---|---|
| అనవసరాలను విడనాడితే విజయమే ! | 111 |
| గతాన్ని తవ్వితే గాయం మనకే !? | 112 |
| పోరాడితేనే విజయం దక్కేది ! | 114 |
| సరిపుచ్చుకుంటే సక్సెస్ రాదు ! | 116 |
| ఇష్టపూర్వకంగా కదలాలి ! | 118 |
| అందుకోగలగడమే గొప్ప స్ట్రెంగ్త్ ! | 120 |
| నువ్వే నానార్థాల నిఘంటువువి ! | 122 |
| సైనికుడివీ నువ్వే ! సైన్యాధికారివీ నువ్వే ! | 124 |
| సమాధానాలే ప్రశ్నార్థకాలు ! | 126 |
| కన్న కలలు సంకల్పాలు కావాలి ! | 128 |
| సర్వరోగనివారిణి - సక్సెస్ | 130 |
| మనం ఆలోచనలను నియంత్రించగలం | 132 |
| సహకరించుకుంటే శక్తిసంపన్నులమే ! | 134 |
| అవకాశం వికసించాలి ! | 136 |
| సరియైన సమయంలో స్పందించాలి ! | 138 |

# స్పెషాలిటీనే మన సక్సెస్






మనం ఊపిరి తీసుకుంటున్నది వర్తమానంలో.
మనం వర్తనం సాగిస్తున్నది సమకాలీన సమాజంలో
కాబట్టి మన వ్యక్తిత్వం కూడా సమాంతరంగా శోభించాలి.




**మ**నం విశిష్ట వ్యక్తులం కావాలంటే మనకంటూ ఒక ప్లానింగ్ ఉండాలి. ఈ ప్లానింగ్ అనేది కాపీకొడితే వచ్చేది కాదు. ఇమిటేషన్ అంతకన్నా కాదు. అచీవ్‌మెంట్‌కు కావలసింది ఇమాజినేషన్. ఆ ఇమాజినేషన్ కార్యరూపంలోకి రావటానికి కావలసింది ప్లానింగ్. ఈ ప్లానింగ్‌తోనే పర్ఫెక్షన్ సాధ్యమవుతుంది. పర్ఫెక్షన్‌తోనే మనలది స్పెషల్ పర్సనాలిటీ అవుతుంది.

మన వ్యక్తిత్వం ప్రత్యేకంగా పరిమళించాలంటే మనకంటూ కొన్ని లక్షణాలు ఉండాలి. అవి స్వతంత్రమైనవి, స్వభావవిరుద్ధంకానివై ఉండాలి. మనకు మనంగా అంటే వైయక్తికంగా ఎదగటానికి కొన్ని లక్షణాలు కావాలి. కుటుంబపరంగా ఎదగాలంటే ఇంకొన్ని లక్షణాలు తోడవ్వాలి. సమాజపరంగా అభివృద్ధి సాధించాలంటే మరికొన్ని లక్షణాలు అవసరమవుతాయి. వృత్తిరీత్యా ఉన్నతిని పొందాలన్నా కొన్ని ప్రత్యేక లక్షణాలు కావలసిందే. ఇలా అన్ని వ్యవస్థలకు అనుగుణంగా మన వ్యక్తిత్వం వికసించాలి. ఆ వికాసం మనకు ఇష్టపూర్వకమయినదై ఉండాలి. పదుగురూ మెచ్చేదై ఉండాలి.

మన వ్యక్తిత్వ విషయంలో సమకాలీన చూపు, సమకాలీన మాటతీరు, సమకాలీన ఆలోచన, సమకాలీన ప్రయత్నం, సమకాలీన నిర్ణయం, సమకాలీన ప్రణాళిక అనేవి మన స్వభావానికి అనుగుణంగా ఉండాలి. **సంకల్పం సమకాలీనమైనదైతే సరిపోదు... స్పందన సైతం వర్తమానానిదే అయి ఉండాలి.** అసలు సమకాలీనం అంటే ఈ కాలానికి సంబంధించింది. వర్తమానం ... నడుస్తున్న చరిత్రగతి. అంటే **కాలానికి ఎదురీది పోరాడాలన్న మనస్తత్వం పనికిరాదు ... అలాగని కాలంతో కొట్టుకుపోయే వ్యక్తిత్వమూ పనికిరాదు.**

క్షణాలు నిమిషాలు కావచ్చు. నిమిషాలు గంటలు కావచ్చు. గంటలు రోజులు కావచ్చు. రోజులు సంవత్సరాలు కావచ్చు. సంవత్సరాలు దశాబ్దాలు, శతాబ్దాలు కావచ్చు. కాలం యుగాలుగా విస్తరించవచ్చు, విభజింపబడవచ్చు.

ఎంతలా విస్తరించినా, విభజింపబడ్డా కాలభ్రమణానికి ఒక కేంద్రం ఉంటుంది. ఆ కేంద్రాన్ని కాదని కాలచక్రం తిరగదు. అలాగే మన వ్యక్తిత్వం కూడా. పైకి వ్యక్తిగతంగా కనిపిస్తుంది. లేదా కుటుంబపరమో, సమాజపరమో అనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే వృత్తిపరమో, ప్రవృత్తిపరమో అనిపిస్తుంది. అయినా ఎన్ని విభజనల మధ్యనయినా 'నేను' మాసిపోదు ... చెరిగిపోదు. ఈ 'నేను' ఆలంబనగా చేసుకునే ఇంతటి వ్యక్తిత్వం రూపుదాలుస్తుంది.

మనలోని ప్రతిఒక్కరికీ కళ్లు, ముక్కు, చెవులు, నోరు, కాళ్లు, చేతులు – ఇలా వివిధ అవయవాలు ఉన్నప్పటికీ – వేటి పని అవి నిర్వర్తిస్తున్నప్పటికీ – అన్ని అవయవాల

పనితీరు సరిగ్గా ఉంటేనే 'నేను' సక్రమంగా ఉన్నట్లు. అలాగని ఈ 'నేను'ను వదిలి ఏ అవయవమూ స్వతంత్రించదు. అలాగే **వ్యక్తిగతంగా మసలినా, కుటుంబంలో కదలాడినా, సమాజంలో తిరుగాడినా, వృత్తిపరంగా వర్తనం సాగించినా అన్నీ సమంగా కలిస్తేనే వ్యక్తిత్వం సంపన్నం అయ్యేది.**

వ్యక్తిత్వం వికసించేది వర్తమానంలో... శోభించేది సమకాలీనంగా. వర్తమాన వ్యక్తిత్వం భవిష్యత్తుపైన కూడా ప్రభావం చూపుతుంది. అందుకే వ్యక్తిత్వ వికాసపరంగా ఆధునికంగా ఎన్ని పోకడలను లక్షణాలుగా చెప్పుకున్నా మన సంకల్పాలు, మన దృక్పథాలు, మన మాటలు, మన చేతలు, మన ప్రయత్నాలు, మన ప్రణాళికలు, మన స్పందనలు ప్రముఖపాత్ర వహిస్తాయి. **మనం ఊపిరి తీసుకుంటున్నది వర్తమానంలో. మనం వర్తనం సాగిస్తున్నది సమకాలీన సమాజంలో. కాబట్టి మన వ్యక్తిత్వం కూడా సమాంతరంగా శోభించాలి.** దీనికి కావలసింది అవగాహన. ఈ అవగాహనతోనే వ్యక్తిత్వం వికసిస్తుంది. దీనికి మరో పేరే శీలం ... కారెక్టర్. అంటే వ్యక్తిమత్వం.

నిజానికి మన వ్యక్తిత్వ వికాసానికి కావలసింది కారెక్టర్ బిల్డింగ్. అంటే శీలవంతులం కావటం. శీలవంతులం అంటే సత్+వర్తనం కలిగి ఉండటం. అంటే మంచి వర్తనం. దీన్నే శోభస్కరమైన, శోభాయమానమైన వ్యక్తిత్వం అనవచ్చు. నిప్పుల కుంపటిపైన బంగారాన్ని కాల్చి శుద్ధి చేస్తాం. కాల్చిన తర్వాత ఏ బంగారమూ మెరుస్తూ ఉండదు. దాన్ని సానబెడితేనే మెరుగు అవుతుంది. ఆ బంగారం ఆభరణంగా రూపుదాల్చి మరింతగా మనసుల్ని దోచుకుంటుంది. అలాగే **సామాజిక పోకడల మధ్య వ్యక్తిత్వం శుద్ధి కావాలి ... సచ్ఛీలంతో అది ఆదర్శవంతం కావాలి. అప్పుడే మన వ్యక్తిత్వం పారదర్శకమై, ప్రత్యేకమై, విశిష్టమై పదుగురిపై ప్రభావం చూపగలుగుతుంది ... వ్యక్తిమత్వమవుతుంది.**



**జీవితం ఒక్కసారే అనుకుంటే ఒక్కరహస్యం చాలు ... జీవితాంతం సక్సెస్ వెన్నంటి ఉండటానికి.**

**దేనికీ వెరవకుండటమే మనలోని బలం ... అదే మన శక్తీ ... యుక్తీ.**




# మన దృక్పథమే మన సక్సెస్ !

సక్సెస్ మన స్వంతం కావాలంటే సక్సెస్‌ను అందుకోగల సత్తా మనలో ఉండాలి. **ఇతరుల కనుసన్నలలో మెలగుతున్నంత కాలం సక్సెస్ మనవైపు కన్నెత్తయినా చూడదు. మనకు మనంగా అడుగులు వేయటం ప్రారంభిస్తే సక్సెస్ మనలను గమనిస్తుంటుంది.** ఆ సక్సెస్‌వైపే చూస్తూ అడుగులు వేస్తే తడబడతాం...తప్పటడుగులు వేస్తాం...జారి పడతాం...ఇలా పడటం అంటే ఫెయిల్యూర్‌ను రుచి చూడటమే. **సక్సెస్‌ను చూస్తూ అడుగులు వేస్తే ఫెయిల్ కాక తప్పదు...ఫెయిల్యూర్‌ను అంచనా వేస్తూ అడుగులు వేస్తుంటే సక్సెస్ సమీపమవుతుంటుంది.**

సక్సెస్ అనేది ఇతరుల కోసం కాదు. ఇతరుల ప్రశంసల కోసం మనం విజేతలం కానక్కరలేదు. సక్సెస్ కేవలం మన స్వంతం. **పరుల దృక్పథంలోంచి కాక మన దృక్పథం నుండి సక్సెస్‌ను చూడటం ప్రారంభించాలి. అప్పుడే మన విలువ ఏమిటో మనకు తెలిసి వస్తుంది ... జీవితానికున్న ప్రయోజనం అర్థమవుతుంది.** అది తరగని విలువ కావాలంటే మనలో కొన్ని వనరులుండాలి. ఆ వనరులకి మనం సమకూర్చుకున్న పద సముదాయమే టాలెంట్స్, స్కిల్స్, క్వాలిటీస్. మనలను నగిషీ పెట్టగల ఈ టాలెంట్స్ అండ్ స్కిల్స్ వల్ల మనలో సెల్ఫ్ అప్రీసియేషన్ అనేదీ సాధ్యమవుతుంది.

గొర్రెల మందలో మనమూ ఒకరం అయితే మన క్వాలిటీస్ ఏమైనట్లు? ఎందుకు పనికి వచ్చినట్లు? మన స్కిల్స్ దేనికోసం? మన టాలెంట్స్ వల్ల ప్రయోజనం ఏమిటి? గుడ్డెద్దు చేలో పడ్డట్టు బ్రతికేయటానికి కాదు కదా సెల్ఫ్ ఎస్టీమ్ అనేది. అసలు **మనం విజేతలం కావటానికే పుట్టాం అన్న విశ్వాసంతో బయలుదేరితే విజేతలం కాకుండా పోము.** మనల్ని మనం గౌరవించుకుంటూ గమ్యం వైపు సాగిపోతున్నంత కాలం ఆనందమూ, విజయమూ రెండు పట్టాలై మన ప్రయాణాన్ని కొనసాగనిస్తాయి.

**ప్రయాణం ముగిసిన తర్వాత ఆనందిద్దామనుకోవటం విజేత లక్షణం కాదు. ప్రయాణిస్తున్నంత సేపూ ఆనందపడటమే విజేత వ్యక్తిత్వం.** Work as though you can live forever, live as though you were going to die tomorrow అన్నట్టుగా విజేతలు శాశ్వత ప్రాతిపదికన సక్సెస్‌ను అంచనా వేయరు. వర్తమానానికి కుదించి ... పరిశ్రమిస్తూ ... శాశ్వతులవుతుంటారు.

# పర్సనాలిటీనే మన స్పెషాలిటీ



ముందు నిన్ను నువ్వు గెలవాలి! అది నీ పర్సనల్ గెలుపు.
ఆ గెలుపుతో పదిమందినీ గెలిపించగలిగితే
'గెలుపు కిరీటం' దక్కినట్లే !






ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా ఇతరుల్ని తక్కువ చేసి మాట్లాడటం వల్ల మన బలహీన వ్యక్తిత్వం బయటపడుతుంది. పరులను కించపరచటంవల్ల మన ఉన్నత వర్తనంపై మచ్చ పడుతుంది. అది ఎంత చిన్నది అయినా చెరగని ముద్రలా మిగిలిపోతుంది. నిజానికి ఇతరుల నుంచి అందుకో వలసింది ఇసుమంతే అయినా, అందుకుని ఆచరణలో పెట్టటం వల్లనే మనం కొండంత అవుతాం. **అబ్జర్వేషన్‌తో అందిన అనుసరణీయతతో మన గొప్పతనం వ్యక్తమవుతుంటుంది.** ఇతరులలోని ఉన్నతాంశను గౌరవించటంలోనే మన విశిష్టత అభివ్యక్తమవుతుంటుంది.

అహంకరించని నాడే మన వ్యక్తిత్వం పదుగురికీ ఆదర్శవంతం అవుతుంది, అనుసరణీయం అవుతుంది. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మనల్ని పదుగురూ అనుసరిస్తున్నారంటే మనం 'మార్గదర్శులం' అనే! ఇలా సైలెంట్‌గా మనం మార్గదర్శులం కావటమే గెలుపు కిరీటం దక్కటం. కిరీటాలు పెట్టుకున్న వారందరూ కిరీటులు కాదు కానీ, పదుగురి మనసులు గెలిచిన మనం మాత్రం 'కిరీటు'లమే! మనుషుల మనసులకు దగ్గిర కాగలగటమే మన గెలుపు! అదే మనకు దక్కిన అవార్డు. ఎదిగినకొద్దీ వొదిగొదిగి వర్తించటం వల్లనే ఈ రివార్డు మనకు దక్కిందన్న విషయం సదా స్మృతిపథంలో నిలిచిపోవాలి.

నాలుగు రోడ్ల కూడలిలో శిలావిగ్రహాన్ని ఆవిష్కరించుకున్నంత మాత్రాన కీర్తి శాశ్వతం కాదు. మార్గదర్శి కాలేనివాడు మార్గమధ్యంలో శిలగా మెరిసినా అది విగ్రహపుష్టి అనిపించుకుంటుందే తప్ప లీడర్ అనిపించుకున్నట్టు కాదు. పైగా ఆ విగ్రహం కొంతకాలం పాటు లాండ్‌మార్క్‌గా పనికొస్తుందే తప్ప అంతకుమించి ఏవిధంగానూ ప్రయోజనకారి కాదు. ఆ విగ్రహానికి తన మందీమార్బలం ఓ కిరీటాన్ని తగిలించినా అది గెలుపు కిరీటం మాత్రం కాదు. పైగా ఆ కిరీటం ఫొటో ఆల్బమ్‌లో మెరుస్తుంటుందే తప్ప ఏనాడూ పదిమంది మనసులలో మెదలదు. అసలు మంది మనసులలో నిలిచిపోయే మహత్కార్యాలు చేసి ఉంటేనే కదా కీర్తి ప్రతిష్టలు?!

కిరీటంలో ఎంతలా వజ్ర వైఢూర్యాలను పొదిగినా అసలు వ్యక్తిత్వంలో మానవత్వ సొబగులు లేనినాడు శిరోభారమే అవుతుంది, తలకొట్టేసి నట్టవుతుంది. అధికారానికి తలవంచి ఎంతలా సన్మానాలు జరుగుతున్నా ఆ పొగడ్తలు వెక్కిరింపులే అవుతుంటాయి. చివరికి సన్మానం పేరిట కిరీటం తగిలించిన చీఫ్‌గెస్ట్ కూడా సన్మాన ప్రసంగం వినటం మానేసి మరో స్పెషల్ గెస్ట్‌తో అప్రస్తుత ప్రసంగానికి దిగుతాడు. అందుకే సోకాల్డ్ ప్రపంచంలో కీర్తి కండువాలను చుట్టుకున్నంత మాత్రాన 'కిరీటి' అనుకుంటూ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2369**

* * *

**Read other books of Dr. Vaasili Vasanta Kumar @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr+Vaasili+Vasanta+Kumar&id=886**